పెళ్లింట విషాదం

● విద్యుదాఘాతంతో మహిళ మృతి ● నిలిచిన కుమారుడి పెళ్లి

కోడేరు, ఏప్రిల్ 21: విద్యుదా ఘాతానికి గురై ఓ మహిళ మృతి చెందడంతో పెళ్లింట విషాదం నెల కొన్నది. ఈ సంఘటన మండలంలోని మైలారంలో సోమవారం చోటు చేసుకున్నది. వివరాలిలా.. మండ లం మైలారం గ్రామానికి చెందిన గూడెం వెంకటయ్య చంద్రకళ దంపతుల కుమారుడు రోషయ్య వివాహం ఈ నెల 23 జరగాల్సి ఉన్నది. ఈ సందర్భంగా సోమవారం వారి ఇంట్లో కుమారుడి వివాహం కోసం పెండ్లి పందిరి వేశారు. పందిట్లో అన్నిర కాల ముగ్గులు వేసి మిగతా పనులన్నీ ముగిం చుకున్న పెండ్లి కుమారుడి తల్లీ చంద్రకళ స్నానం చేయ డానికి బాత్రూం లోకి వెళ్లింది. వారి బా త్రూంలో ఉన్న స్విచ్ బోర్డుకు ప్రమాదావశాత్తు చేతి తగ లడంతో అప్పటికే విద్యుత్ సరఫరా ఉన్నందున షాక్ కొట్టింది. ఈ ప్రమా దంలో చంద్రకళ అక్కడి కక్కడే మృతి చెందినట్లు వారు తెలిపారు. పెండ్లి కుమారుడి తల్లీ విద్యు త్ ప్రమాదానికి గురై మృతి చెందడంతో పెళ్లింట తీవ్ర విషాధం నెల కొన్నది.

ప్రజావాణికి 35 ఫిర్యాదులు

ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్

నాగర్‌క ర్నూల్, ఏప్రిల్ 21: కలెక్టరేట్‌లో సోమవారం నిర్వ హించిన ప్రజావాణి కా ర్యక్రమం ద్వారా ప్రజల నుంచి 35 ఫిర్యా దులు అందాయి. ఫిర్యాదులను ఏవో చంద్రశేఖర్ పరిశీలించి ఫిర్యాదు దారు లతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజావా ణిలో వచ్చిన ఫిర్యాదులను ఎప్ప టికప్పు డు పరిష్కరించాలని అధికారు లను సూచించారు. అన్నిశాఖల అధికా రులు తమ శాఖ కు సంబంధించిన ఫిర్యా దులకు పరి ష్కార మార్గం చూపాలన్నారు. కార్యక్రమంలో కలెక్టరేట్‌లోని వివిధ విభా గాల సూపరిం టెం డెంట్లు, అన్ని శాఖల అధికారులు తది తరులు పాల్గొన్నారు.

ఎస్పీ కార్యాలయానికి 9 ఫిర్యాదులు

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఎస్పీ కార్యాలయానికి 9 ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఫిర్యాదు దారులతో నేరుగా మాట్లాడి సమస్యలు తెలుసుకు న్నారు. ఫిర్యాదులను త్వరగా పరిష్కరిం చాలని ఆయా ప్రాంతాల పోలీస్ అధికా రులకు సూచించారు. న్యాయం చేయా లంటూ 5, భూమి పంచాయితీకి సంబం ధించి 3, భార్యాభర్తల గొడవలకు సంబం ధించి 1 ఫిర్యాదు అందాయి.

తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

● లట్టుపల్లి, మహదేవునిపేటలో పంటలను పరిశీలించిన బీఆర్ఎస్ నాయకులు

బిజినేపల్లి, ఏప్రిల్ 21: గాలివానకు తడిసిన వరి, మొక్కజొన్న ధాన్యాలను ప్రభుత్వమే కొను గోలు చేయాలని మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పులెందర్ డ్డె డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని మహదేవుని పేట, లట్టుపల్లి గ్రామాల్లో ఆదివారం కురిసిన అకాల వర్షానికి ముద్దయిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.. కోతద శలో ఉన్న మొక్కజొన్న, వరి పంటలు ఈదురు గాలులకు నేలకు ఒరిగాయన్నారు. రైతులు ఆరుగాలం కష్టించి పం డించిన పంటకు గిట్టు బాటు ధర లేకపోవ డం, మరో పక్క ఆకాల వర్షానికి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. ఎలాంటి నిబంధనలు లేకుండా మద్దతు ధరకు తడిసి న ధాన్యాన్ని కొను గోలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మహేశ్వర్ డ్డె, బాలస్వామి, తిరుపతిరెడ్డి, శేఖర్‌రావు, శ్రీను, బస్వ రెడ్డి వెంకటయ్య ఉన్నారు.

రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

వరంగల్ సభ వాల్ రైటింగ్

అచ్చంపేటరూరల్, ఏప్రిల్ 21 : బీఆర్ఎస్ వరంగల్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని అచ్చంపేట నియో జవర్గంలో బీఆర్ఎస్ నాయకులు సోమవారం ప్రచారం చేశారు. వాల్ పోస్టర్లు, వాల్ రైటిం గ్‌లతో సోషల్ మీడియ ద్వారా పోస్టులు చేస్తు చలో వరంగల్ కార్యక్రమాన్ని విజయవంతం కోరుతూ ప్రజల్లో పార్టీ నాయకులు ప్రచారం చేస్తున్నారు. మండలంలోని చెన్నారం గేటు ప్రయాణికుల ప్రాంగణ అవరణలో తేదీని వివరిస్తూ గ్రామాల్లో వాల్ పోస్టర్లు అటించడం, వాల్ రైటింగ్ వేయించారు.

వంగూరులో..

వంగూరు, ఏప్రిల్ 21: ఈ నెల 27న వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తిలో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేనేపల్లి గణేశ్‌రావు సోమవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. 14 ఏళ్లు ఉద్యమాన్ని శాంతియుతంగా చేపట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంతో పాటు తొమ్మిదిన్నరేళ్లు సీఎంగా ఉండి దగాపడ్డ తెలంగాణను బంగారు తెలంగా ణా మార్చిన బీఆర్ఎస్ ఆధినేత కేసీఆర్ పాల్గొననున్న ఈ సభకు మండలంలోని వివిధ గ్రామాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు అధిక సంఖ్యలో తరలిరా వాలని కోరారు.

కల్వర్టును ఢీకొన్న కారు: ఉపాధ్యాయుడి మృతి

వెల్దండ, ఏప్రిల్ 21: హైదరా బాద్ –శ్రీశైలం జాతీయ రహదారిపై మండలం పెద్దాపూర్ సమీపంలో కారు కల్వర్టును ఢీ కొట్టిన ప్రమాదంలో తెల్కపల్లి ప్ర భుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు పాపిశెట్టి శ్రీనివాసులు (61) దుర్మరణం చెందారు. వివరాలిలా.. తెల్కపల్లి మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్ఎంగా పనిచేస్తున్న శ్రీనివాసులు హైదరా బాద్ నుంచి తెల్కపల్లికి కారులో వస్తుండగా మండలంలోని పెద్దాపూర్ సమీపంలో పెట్రోల్ బంకు వద్ద కల్వర్టును ఢీకొన్నాడు. దీంతో అతడికి తీవ్ర గాయాలు కాగా కల్వకుర్తి ప్రభుత్వ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. హైదరాబాద్‌లో బీటెక్ సెకండియర్ చదువుతున్న కూతురు కోసం భార్య కమల మన్నెగూడలో అద్దె నివాసంలో ఉంటున్నారు. అచ్చంపేటలో తననివాసంలో ఉండి పాఠశాలకు వెళ్లే హెడ్ మాస్టర్ శ్రీనివాసులు ప్రతి ఆదివారం సెలవు దినంలో హైదరా బాద్‌లో తన భార్య కూతురు వద్దకు వెళ్లి వచ్చేది అని బంధువులు తెలిపారు.

ఈ క్రమంలో హైదరా బాద్ వెళ్లి తిరిగి సోమవారం విధులకు హాజర య్యేందుకు కారులో వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నది. ఈ ఘటన విషయం తెలుసుకున్న డీఈవో రమేశ్‌కుమార్, పలువురు ఉపా ధ్యా యులు కల్వకుర్తికి చేరుకొని మృత దేహానికి నివా ళులర్పించారు.

రంపం బ్లెడుతో భర్తపై భార్య దాడి

లింగాల, ఏప్రిల్ 21 : భర్తపై రంపం బ్లెడుతో భార్య దాడి చేసి గాయపర్చిన ఘటన నాగర్‌కర్నూల్ జిల్లాలో చోటు చేసుకున్నది. ఎస్సై వెంకటేశ్వర్లుగౌడ్ కథనం మేరకు.. లింగాల మండలం అవుసలికుంట కు చెందిన కుర్మయ్య భార్య చెన్నమ్మతో కలిసి ఈనెల 19వ తేదీన రాత్రి ఇంట్లో ఉండగా.. ఇద్దరి మధ్య గొడవ జరిగింది. దీంతో ఆగ్రహానికి లోనైన భార్య భర్తపై రంపం బ్లేడ్‌తో గొంతుకోసింది. తీవ్ర గాయాలతో కుర్మయ్య కేకలు వేయడంతో అతడి తమ్ముడు వెంకటయ్య తేరుకొని అక్కడకు చేరుకొని వెంటనే అంబులెన్స్‌లో మండల కేంద్రంలోని దవాఖానకు తరలిం చాడు. వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం నాగర్‌కర్నూల్ దవాఖానకు తరలించారు. సోమవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

డ్రైవర్ కుటుంబానికి న్యాయం చేయాలి

లింగాల, ఏప్రిల్ 21: రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్ కుటుం బానికి న్యాయం చేసి ఆదు కోవాలని మేలుకో ఆటోడ్రైవర్స్ అన్న యూ నియన్ సభ్యులు వెంకటేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని కొత్త కుంటపల్లి గ్రామానికి చెందిన విడ గొట్టి మహేశ్ అనే ఆటో డ్రైవర్ గుండెపోటుతో ఆదివారం హైదరా బాద్‌లో మృతి చెందగా సమాచారం తెలుసుకున్న మేలుకో ఆటోడ్రైవర్స్ అన్న యూనియన్ సభ్యులు సోమవా రం మృతుడు కుమార్తె పేరిటా రూ.20వేలు డిపాజిట్ చేశారు. ఈ సందర్భంగా ఆ యూ నియన్ సభ్యుడు వెంకటేశ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఫ్రీ బస్సులు పేరుతో ఆటోడ్రైవర్లకు ఉపా ధి లేకుండా పోయిందని ఆరోపించారు. ప్రభుత్వం మృతి చెందిన డ్రైవర్ల కుటుం బాలను ఆదు కోవాలని కోరారు. రాజేశ్ గౌడ్, శ్రీకాం త్‌యాదవ్, పాల్గొన్నారు.

హైమాస్ట్ లైట్ ప్రారంభం

చారకొండ, ఏప్రిల్ 21: మండలంలోని మర్రిపల్లిలో ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సహకారంతో ఏర్పా టు చేసిన హైమాస్ట్ లైట్‌ను ఎస్సై శంషొద్దీన్, స్థానిక నేత బాల్ రాంగౌడ్, మాజీ సర్పంచ్ నరేశ్ నాయక్ సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు వెంకట య్యగౌ డ్, గోరెటిశివ, లక్ష్మణ్‌నాయక్, రవీందర్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

భూభారతితో ప్రతి రైతుకూ మేలు

● జిల్లా అడిషనల్ కలెక్టర్ అమరేందర్

అమ్రాబాద్, ఏప్రిల్ 21: భూభారతి చట్టం ప్రకారం ప్రతి రైతుకు మేలు జరు గుతుందని జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ అమ రేందర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎమ్‌కే ఫంక్షన్‌హాల్, పదర మండల కేంద్రంలోని రైతు వేదికలో ఉమ్మడి మండలాల వారికి భూభారతి అవగాహన సదస్సు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతి థిగా హాజరై రైతులు, ప్రజలకు అవగాహన కల్పించారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటుచేసిన భూభారతిలో భూభారతి చట్టంలో అసైన్డ్‌మెంట్ భూములు, తదితర భూములకు న్యాయం జరు గుతుందన్నారు. ఈ భూమి హక్కు చట్టంలో మొదటి విడుతలో తాసీల్దార్‌కు, రెండో విడుతలో ఆర్డీవోకు, మూడో విడతలో కలెక్టర్‌కు దరఖాస్తు చేసుకోవాలని, అనంతరం సీసీఎల్ ద్వారా దరఖాస్తు చేసు కొని తమ భూములు రికార్డుల ప్రకారం సరిచూసు కోవచ్చని ఆయన తెలిపారు. భూభారతి చట్టం అన్ని రకాలుగా భూ సమస్యలను పరిష్కరిస్తుందని ఆయన వివరించారు. కార్యక్రమంలో ఆర్డీవో మాధవి, ఎంపీడీవో వెంకటయ్య, తాసీల్దార్ శైలేంద్రకుమార్, సురేశ్‌బాబు, నాయకులు సంతోశ్, హరినారాయణ, వెంకటయ్య, మల్లికార్జున్, బాల్లింగం గౌడ్, రహీం, రాజారాం రెవెన్యూ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ అమరేందర్

నేడు భూభారతిపై సమావేశం

బల్మూరు, ఏప్రిల్ 21 : మంగళవారం ఉదయం 10గంటలకు మండలకేంద్రంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతిపై సమావేశం ఉంటుందని తాసీల్దార్ శ్రీకాంత్ సోమవారం తెలిపారు. కార్యక్రమానికి కలెక్టర్ సంతోష్ రానున్నట్లు పేర్కొన్నారు. భూమి హక్కుల రికార్డుపై అవగాహన ఉంటుందని, మండలంలోని ప్రతి రైతు హాజరుకావలని కోరారు.

ఉప్పునుంతలలో..

ఉప్పునుంతల, ఏప్రిల్ 21 : ఉప్పునుంతల రైతువేదికలో మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు భూభారతి చట్టంపై అవగా హన సమావేశం నిర్వహిస్తున్నట్లు తాసీల్దార్ ప్రమీల సోమవారం ప్రకటనలో తెలిపారు. సమా వేశానికి వివిధ పార్టీల నాయకులు, రైతులు, అధికారులు తప్పని సరిగా హాజరుకావాలని పేర్కొన్నారు.

ఉమ్మాపూర్‌లో నర్సరీ పరిశీలన

నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీపీ వెంకటేశ్

వంగూరు, ఏప్రిల్ 21: మండలంలోని ఉమ్మాపూర్‌లో నర్సరీని సోమవారం ఎంపీపీ వెంకటేశ్ పరిశీలించారు. ఈ సందర్భంగా నర్సరీలోని మొక్కలు ఏపుగా ఉన్నప్పటికి అక్కడక్కడ ఉన్న కలుపు మొక్కలను తొల గించాలని సిబ్బందికి సూచించారు. ఆయన మాట్లాడుతూ నిత్యం మొక్కలకు నీటిని అందించి వాటిని జాగ్రత్తగా కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో మేట్ రమేశ్ పాల్గొన్నారు.

రైతులకు అవగాహన

లింగాల, ఏప్రిల్ 21 : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టంపై రైతులకు మంగ ళవారం అవగాహన నిర్వ హిస్తున్నట్లు తాసీల్దార్ పాండునాయక్ సోమవారం ప్రకటనలో తెలిపారు. భూ భారతి చట్టంపై స్థానిక రైతు వేదికలో సమావేశం నిర్వ హించనున్నట్లు తెలిపారు.

జాతరను విజయవంతం చేయాలి

బిజినేపల్లి, ఏప్రిల్ 21:ఈ నెల 26న జిల్లా కేంద్రంలో బహుజన సమా జ్‌వాద్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న మహా నీయుల జయంతి ఉత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు రాంచందర్ కోరారు. సోమవారం మండలంలోని జాతరకు సంబం ధించిన పోస్టర్లను మండల కమిటీ ఆధ్వర్యంలో విడుదల చేశారు. జెడ్పీ మైదానంలో జరిగే జాతరకు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో నాగన్న, పృథ్వీరాజ్, కల్యాణ్, రాంచందర్, వెంకటేశ్, శ్రీహరి, శ్రీనివాసులు, మల్లేశ్ తదితరులు ఉన్నారు.

సంక్షేమ బోర్డును ఏర్పాటుచేయాలి

పెద్దకొత్తపల్లి, ఏప్రిల్ 21: తెలంగాణ రాష్ట్రంలో కనీస వేతనాల సవరణ జరగలేదని భారతీయ మజ్దూర్ సంఘ్ రాష్ట్ర సంఘటన కార్యదర్శి రామ్మోహన్ అన్నారు. సోమవారం మండలంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ప్రభుత్వం అసంఘటిత కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఎంఎస్ జిల్లా కన్వీనర్ చంద్ర శేఖర్, నాయకులు ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

వడదెబ్బతో గిరిజన మహిళ మృతి

కొల్లాపూర్ రూరల్, ఏప్రిల్ 21 : నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం ముక్కిడిగుండం గ్రామానికి చెందిన ఓ మహిళ వడదెబ్బతో సోమవారం మృతి చెందింది. వివరాల్లోకి వెళితే లావుడ్య లక్ష్మి(55) కుమారుడు ఆరేండ్ల కిందట మృతి చెందగా మూడేండ్ల కిందట భర్త మృతి చెందాడు. అయితే లక్ష్మి కోడలు, మనువలతో కలిసి హైదరాబాద్‌లో కూలీనాలి చేసి జీవించే వారు. ఇటీవల గ్రామానికి వచ్చిన ఆమె రేకుల షెడ్డులో ఉండగా సోమవారం మధ్యాహ్నం వడదెబ్బకు గురై మృతి చెందింది. మృతురాలి లక్ష్మి కుటుంబానికి ప్రభుత్వం ఆర్థికంగా సహాయ సహకారాలు అందించి ఆదుకోవాలని గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు అశోక్ డిమాండ్ చేశారు.

ప్రభుత్వ కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలి

● ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి

బిజినేపల్లి, ఏప్రిల్ 21: రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యాన్ని విక్రయించాలని, దళారులను నమ్మి మోస పోవద్దని ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని మంగనూర్‌లో ఐకేపీ మహిళా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ప్రారం భించి మాట్లాడారు.. సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇవ్వడం జరు గుతుందన్నారు. అనంతరం మంగనూర్ శివారులో ఆదివారం కురిసిన వర్షానికి నష్ట పోయిన పంటలను పరిశీలించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ బాల్‌రాజు గౌడ్, పర శు రాము లు, కృష్ణారెడ్డి, ఈశ్వర్, శ్రీను, కృష్ణ, మల్లికార్జున్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

తిమ్మాజిపేటలో..

తిమ్మాజిపేట, ఏప్రిల్ 21: ధాన్యం కొను గోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఎమ్మెల్యే రాజేశ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం మండలంలోని బుద్దసముద్రం, ఆవంచ గ్రామాల్లో పీఏ సీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొను గోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంట కోసిన రైతులకు వెంటనే గన్నీ ఇవ్వాలని, కొరత లేకుండా చూసుకోవాలన్నారు. సన్న రకాలకు రూ.500 బోనస్ ప్రభుత్వం ఇస్తుందని, రైతుల వివరాలను వెంటనే పంపాలన్నారు. తడిసిన ధాన్యాన్ని కొను గోలు చేయాలన్నారు. బుద్దస ముద్రంలో ఆదివారం సాయంత్రం ఈదురు గాలలు నేలకు ఒరి గిన మొక్కజొన్న పంటను ఎమ్మెల్యే పరిశీలించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడీ పూర్ణచంద్రరెడ్డి, ఏవో కమల్‌కుమార్, విండో వైస్ చైర్మన్ రాందేవ్‌రెడ్డి, సీఈవో శ్రీను పాల్గొన్నారు.

బుద్ధసముద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

సెలవుల్లో పిల్లల భద్రత ప్రధాన లక్ష్యం

● షీటీం జిల్లా ఇన్‌చార్జి విజయలక్ష్మి

విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న విజయలక్ష్మి

కోడేరు, ఏప్రిల్ 21: వేలవి సెల వుల్లో పిల్లలు ఇంట్లో ఒంటరిగా ఉండే అవకాశం ఉన్నందున జాగ్రత్తగా ఉండాలని ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే షీటీం నెంబర్‌కు సమాచారం అందించాలని జిల్లా షీటీం ఇన్‌చార్జి విజయలక్ష్మి పేర్కొన్నారు. మండలంలోని కస్తుర్బాగాంధీ బాలికల విద్యా నిలయంలో సోమవారం నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆమె ముఖ్యఅతి థిగా హాజరై మాట్లాడారు.. రెండు రోజుల్లో పాఠశాలలకు వేసవి సెలవులు వస్తున్నాయని, పిల్లలు ఇంటి వద్ద ఎక్కువ సమయం ఉండే అవకాశం ఉన్నందున ఆయా సందర్భాల్లో ఎవరైనా అమ్మాయిలపై అసభ్యంగా ప్రవర్తించినా లైంగిక దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుం టామన్నారు. అమ్మాయిలు ఎక్కువగా తెలిసిన వారిచే మోసపోతున్నారన్నారు. కొత్తగా పరిచయమైన వ్యక్తులతో వ్యక్తిగత విషయాలను షేర్ చేయడం చాలా ప్రమాదకరమన్నారు. ప్రస్తుతం సోషల్ మీడియా వాడకంలో అపరిచిత వ్యక్తులతో సంబం ధాలు పెట్టు కొని తమ వ్యక్తిగత వివరాలను ఇవ్వడం ద్వారా మోస పోకుండా ఉండాలని సూచించారు. మైనర్ బాలికలు లైంగిక వేధిం పులకు గురైతే భరోసా కేంద్రం అండగా ఉంటుందని, ఇలాంటి పరిస్థితుల్లో భరోసా కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. భరోసా కేంద్రంలో బాధితులకు స్టేట్ మెంట్ రికార్డు కౌన్సిలింగ్ మెడికల్ టెస్టులు లీగల్ సపోర్టు ఉంటాయన్నారు. కార్యక్రమంలో జిల్లా షీటీం మెంబర్ వెంకటయ్య, భరోసా టీం జ్యోతి, ఉపా ధ్యా యులు తదితరులు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్లకు తక్షణమే వేతనాలు చెల్లించాలి

● ఐఎన్‌టీయూసీ జిల్లా కార్యదర్శి బంగారి పర్వతాలు

నాగర్‌క ర్నూల్ రూరల్, ఏప్రిల్ 21: ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్లకు మూడు నెలల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని కో రుతూ.. కలెక్టర్ కార్యాలయంలోని డీఆర్‌డీవో పీడీ కార్యాలయంలోని ఏపీడీ చంద్రశేఖర్‌కు సోమవారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా బంగారు పర్వతాలు మాట్లాడుతూ.. ఉపాధి హామీ కూలీలకు రోజు కూలి రూ. 400 పెంచి 150రో జుల పని దినాలు కల్పించాలని, అదేవిధంగా ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భ ద్రత, మినిమం పేస్కేల్ వర్తింప జేయాలన్నారు. ఎన్ఆర్ఈజీఎ స్‌లో అ న్ని స్థాయిల ఉద్యో గు మాదిరి ఫీల్డ్ అసిస్టెంట్లను కూడా ఎఫ్‌టీఈలుగా కన్వర్ట్ చేసి కనీస వేతనం రూ. 25 వేలు, హెల్త్ కార్డు ఇస్తూ విధి నిర్వహణలో మృతిచెందిన వారి కుటుంబాలకు పది లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు. 4779 స ర్క్యూలర్‌ను రద్దు చేసి రూల్ 3కింద తొ లగించిన ఫీల్డ్ అసిస్టెంట్లను తిరిగి విధుల్లోకి తీసు కోవాలని కోరారు. ఉపాధ్య క్షుడు నాగలాపురం శ్రీశైలం, సత్యం, జిల్లా అధ్యక్షుడు వేమన్న, శాంత య్య, కే నాగేంద్రం, పి రాములు, కుర్మయ్య, రాజు, వెంకటయ్య, కురుమూర్తి, మల్లేశ్ పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

ఉపాధిహామీ కూలీలకు నాలుగు నెలల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని వ్యవ సాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బి.బాల స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట వారు సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఆయన మాట్లాడుతూ.. మండలంలోని అన్ని గ్రామాల్లో 20రో జుల నుంచి కూలీల సమస్యలపై సర్వే నిర్వహించగా నాలుగు నెలల నుంచి బిల్లులు రాక చాలా ఇబ్బందులకు గుర వుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో కోటేశ్వర్‌కు అంద జేశారు. కార్యక్రమంలో వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్య క్షులు అద్యపాగ సుభాష్, డీవైఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎన్.మధు, సురేష్, ఉపాధి కూలీలు బంగారమ్మ, ఆలివేల, పార్వతమ్మ, బాలమణి, రాములమ్మ, కుర్మయ్య, బాలకిష్టయ్య, రాములు, బాలయ్య పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

వినతి పత్రం అందిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు

నిల్వలను తనిఖీ చేస్తున్న కృష్ణయ్య

నిల్వలు సరితూగాలి

అచ్చంపేటటౌన్, ఏప్రిల్ 21 : స్టాక్ గ్రౌండ్ నిల్వలు ఆన్‌లైన్ నిల్వలు సరి తూగాలని మండల వ్యవసాయ అధికారి కృష్ణయ్య అన్నారు. సోమవారం పట్ట ణంలోని మన గ్రోమోర్ అదేవి ధంగా పలు ఫర్టి లైజర్స్ దుకా ణాల్లో తనిఖీ నిర్వహించి మాట్లా డారు. ఫర్టి లైజర్స్ దూకాణాల్లో ఉన్నటువంటి స్టాక్ నిల్వలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలని తనిఖీ నిర్వ హించినప్పుడు ఆన్‌లైన్ నిల్వలకు గ్రౌండ్ నిల్వలకు సమానంగా ఉండాలన్నారు. ఏమాత్రం తేడా వచ్చిన చర్యలు తీసుకుం టామన్నారు.

నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

కొల్లాపూర్: మామిడి తొటలను పరిశీలిస్తున్న సీపీఎం మండల కార్యదర్శి శివవర్మ

కొల్లా పూర్ రూరల్, ఏప్రిల్ 21: మండలంలోని నార్లా పూర్‌లో మామిడి తోటల రైతులను ఆదుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి శివవర్మ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా కొల్లాపూర్‌లో మామిడి తోటలు అకాల వర్షానికి పండిన పంట అంతా నేలపాలయ్యాయన్నారు. ప్రభుత్వం నష్ట పోయిన రైతులను ఆదు కోవాలని డిమాం డ్ చేశారు. సీపీఎంనాయకులు సత్యనారాయణ, రాముడు, రైతులు సత్యం, చెన్నమ్మ, ఎల్లమ్మ, కాశన్న తదితరులు పాల్గొన్నారు.

ఊర్కొండలో..

ఊర్కొండ, ఏప్రిల్21: మండలంలోని చాలపల్లి, మాధారం, గుడిగా న్‌పల్లి, రేవల్లి ఆయా గ్రామాల్లో ఆదివారం కురిసిన అకాల వర్షానికి మొ క్కజొన్న, వరి పంటలు ఈదురు గాలులకు నేలకు ఒరిగాయి. సోమవారం కిసాన్ మోర్చ జాతీయ నాయకులు పా పన్నగౌడ్ మాధారంలో నష్ట పోయిన పంటలను పరిశీలించి మాట్లా డారు.. ప్రభుత్వం స్పందించి రైతులను నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరారు. అలాగే మండలంలోని ఆయా గ్రామాల్లో ఆదివారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి నష్ట పోయిన పంటలను సోమవారం వ్యవసాయ అధికారిణి దీప్తి ఆయా గ్రామాల వెళ్లి పంటలను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. నష్ట పోయిన పంట పై నివేదికను తయారు చేసి ఉన్నతా ధికారులు పంపుతామన్నారు. ర్యక్రమంలో రాష్ట్ర మోర్చ ఉపా ధ్య క్షుడు బాలకృష్ణ, గోవర్ధన్ గౌడ్, వెంకట్‌రెడ్డి, శాంసుందర్ డ్డె పాల్గొన్నారు.

ఊర్కొండ: మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న ఏవో

నేలకురాలిన మామిడి కాయలు

పెద్దకొత్తపల్లి, ఏప్రిల్ 21: మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం సాయంత్రం ఈదురుగాలుల దాటికి మామిడి తొటలల్లోని మామిడి కాయలు నేలకు రాలిపోయాయి. దీంతో రైతులకు భారీ నష్టం వచ్చే అవకాశం ఉందని రైతు సంఘాల నాయకులు పేర్కొంటున్నారు. సంబంధిత అధికారులు వెంటనే పంట నష్టంపై అంచనా వేసి పరిహారం చెల్లించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

ఇంటింటి ప్రచారం చేస్తున్న ఉపాధ్యాయులు

ప్రభుత్వ ఉపాధ్యాయుల ఇంటింటి ప్రచారం

వెల్దండ, ఏప్రిల్ 21: ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల జీహె చ్‌ం ర వీందర్ అన్నారు. సోమవారం మండలంలోని దుబ్బతండా, పోచమ్మగడ్డతండా, రావిచెట్టు బ